శ్రీరామజయం.

శ్రీమేధాదక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

రామచంద్ర శతకము.

ఇది

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా ధూళిపాళ్ళగ్రామనివాసులున్ను
ప్రబంధకవితాచాతురీ ధురీణులును విబుధజన విధేయులునగు

బ్రహ్మశ్రీ

కలవకొలను వెంకటప్పయ్యగారిచే రచియింపంబడి

డిటో జిల్లా డిటో తాలూకా, పాకాలపాటిగ్రామ నివాసులునగు
మహారాజశ్రీ వచ్చా కృష్ణమరాజుగారి తనూభవుండగు నరసింహారావుగారి ద్రవ్యసహాయముచే ముద్రింపించి ప్రచురింపబడినది.

కే. బి. కృష్ణారావుచే
గుంటూరు వాణీముద్రాక్షరశాలయందు ముద్రింపంబడినది.
1910.

సుజనులారా ?

ప్రబంధకవితాచాతురీధురీణులగు బ్రహ్మశ్రీ కలవకొలను వెంకటప్పయ్యగారిచే రచియింపబడిన గ్రంథములు.

1 ఉత్తరేశ్వరశతకము—కేవలభక్తిరసము.

2 మిత్రబోధిని మాలికాశతకము—నీతివిషయము.

3 మానసబోధమంజరి—వేదాంతవిషయము.

4 వేణుగోపాలస్తోత్ర కందార్థశతకము—కేవలభక్తిరసము.

5 యల్లమంద కోటేశ్వరశతకము—కేవలభక్తిరసము

6 నయగుణప్రదర్శిని—నీతివిషయము లోకోక్తులు. 1,000 కంద, గీత పద్యములు

7 సుజనదర్శని—సుజనుల దీకాదర్శ, అర్జీలు, ప్రత్యుత్తరములు మొదలయినవి పద్యములు

శ్రీరస్తు.

శ్రీరామాయనమః.

శ్రీమేధాదక్షిణామూర్తిః పరబ్రహ్మణేనమః.

రామచంద్రశతకము.

గీ॥ శ్రీమదార్యాపోష చిరతరచిత్సుఖ । రూపనిగమవినుత పాపరహిత । కంధిశయనభక్త కలుషాళిసంహార । రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥ ౧

నీదుకరుణచేత నిక్కంబుబల్కెద । గానిప్రజ్ఞకొఱకు గాదుగాన। దీనినవధరించి తిరముగానన్బ్రోవు । రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥

నాదుగురునిమదిని నమ్మినేనిత్తరి । జెప్పబూనితివుడు చిత్తగింపు।
దేవదేవభక్త దీనజనావన । రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥ ౩

బాణుకాళిదాసుభవభూతిభారవి। ముఖ్యులైనకవుల మొదటదలచి
తిక్కయజ్వయాదిధీరులవినుతింతు। రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥ ౪

ఆటవెలదిశతకమతిభక్తితోజెప్ప। బూనినాడయేను పుణ్యదివస।
మందుభక్తితావకాంఘ్రులుసేవింతు। రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥ ౫

పండితోత్తముండుపద్యాళితప్పుల। నొప్పజేసిమిగుల మెప్పగాంచు।
తార్కికుండుసతముతప్పులేవెతకును। రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥ ౬

శాస్త్రియైననేమి చర్చ్యాపరుండైన । నేమిభువిని యోగియైన
నేమి । నీదుభక్తిలేక నిపుణుండుగాడయా । రమ్యసుగుణసాంద్ర॥ ౭

సరసవాక్యములను గ్రావ్యంబుగాజెప్పి । విరసమైనపనుల విర
వీగు । నట్టివారిజేర హాస్యంబునొందనే । రమ్యసుగుణసాంద్ర॥

సతులరతులఁగోరి సంచరించెడువారు। నీదుభక్తులనుచు నిశ్చ
యింప। జాలవారియమదు చాలఁజేశిక్షింప। రమ్యసుగుణసాంద్ర॥ ౯
మున్ను మానవరులు మోసంబునొందరే। చెలులమోహమునను
జేసిభువిని। కపటవేషగాండ్ర కలుషముల్ బోవునా। రమ్యసుగుణ॥ ౧౦
నీవుపంచభూత నియతిప్రపంచంబు। నమరజేసిపరుడ వైతివను
చు। తెలిసివినుతిజేతు దేవేంద్రవందిత। రమ్యసుగుణసాంద్ర॥ ౧౧
సకలమంత్రసార సంగ్రహంబేసిదు। నామమనుచు నెరిగి నరుడు
సతము। స్మరణజేసెనేని సమకూరుమోక్షంబు। రమ్యసుగుణ॥ ౧౨
సకలజనులమనము చలనంబునొందుట। కిలను హేతుయుగ ము
దెట్టిదనిన। స్త్రీలుధనముపీటి జేరకము క్తుడౌ। రమ్యసుగుణసాంద్ర॥ ౧౩
సగుణుడనుచుమిమ్ము సాధులువర్ణింత్రు। నిర్గుణుండటంచు నెంతు
రవని। మానముద్రదాల్చు మహనీయులానక్తి। రమ్యసుగుణ॥ ౧౪

కాంతు లేనినరుడు గడుధన్యుడా భువి । కాంతు భువికిదివికి గాడు
హితము । కాంతువదలినిన్ను గనుట మేముక్తియే । రమ్యసుగుణా॥ ౧౫

భక్తియనగధరను పాటింపగాలేదు । యుక్తివలనగురుని యు
క్తులిట్లు । వ్యక్తిచేతగనిన వాడుగదా సుఖి । రమ్యసుగుణసాంద్ర॥ ౧౬

గర్వమనెడు పెద్ద గట్టుశిరంబున । బెట్టిసంచరించు నట్టివెనటి ।
వాడునరుడు గాడు వానరుండనవచ్చు । రమ్యసుగుణసాంద్ర॥ ౧౭

కొంతమందిజనులు కూడదయ్యా భార్య । పుత్రయుతుల కిలను
ముక్తిలేదు । యనుచుబల్కుచుందు రబ్బురంబదిగాదె । రమ్య॥ ౧౮

సారరహితమైన సంసారసాగరం । బందుమున్గియుండు నట్టినాకు
పోతమీవెనుమ్మి భూతలమందున । రమ్యసుగుణసాంద్ర॥ ౧౯

వాదభేదములనువదలి నిన్నాత్మలో । నమ్మినాడనేను నయము
గాను । నిన్నునమ్మువారు నిత్యముక్తులుగారె । రమ్యసుగుణ॥ ౨౦

వాదమీావుగాక వలనొప్పగానాద । బిందుకళయుగాక యుందు
వయ్య । సాధువితతి మానసంబులనిరతంబు । రమ్యానుగుణసాంద్ర॥ ౧౧
మాయమాయయనుచు మహిసర్వజనములు । పలుకుచుందుర
య్య పలువిధముల । తెలివిగలుగమాయ తెగిపటాపంచగా । రమ్య॥ ౧౨
వాసుదేవదృష్ట వర్తనునకుసాధు । సంగమేలభువిని స్వర్భరోమ।
మునకుకుసుమగంధ మోదంబుభంగిమె । రమ్యానుగుణసాంద్ర॥ ౧౩
ఎన్నితప్పులున్న నన్నిక్షమించెదు । వాడపీవునాకు వాదమేల।
నన్నుగన్నతండ్రి నాపెన్నిధానమా । రమ్యానుగుణసాంద్ర॥ ౧౪
మాటలెల్లనట్టి మాటలేతత్స్వర । మెరుగనట్టివారి కెల్లధరణి ।
మాటలనగనీదు మంత్రముల్ చర్చింప । రమ్యానుగుణసాంద్ర॥ ౧౫
చూపునిల్పినిన్ను సూటిగావీక్షించి । నయముగానుకార్య చయ
ములన్ని । చక్కబెట్టువాడు నగసుంధరలోన । రమ్యానుగుణ॥ ౧౬

భక్తవర్యుడన్న పరమసాధువటన్న । యోగివన్న లేక భోగివన్న ।
నీదుకరుణవలన నిజముతై విలసిల్లు । రమ్యసుగుణసాంద్ర॥ ౨౭

ధనము రాళ్ళపగిది తాజూచి స్వప్నంబు । నం మున్నె నధర పరాంగన
లను । కోరనట్టివాడు గుణవంతుడేనయా । రమ్యసుగుణసాంద్ర॥ ౨౮

మనము సాక్షిగాదె మహిని నీ వేసేవ । టన్నమాటలెల్ల నగసిచూ
డ । మనసుమాయమయిన మాటలింకేలనో । రమ్యసుగుణసాంద్ర॥ ౨౯

హరుడవన్న నీవె యజుడన్న నీవె కా । నన్యమేమి లేదు హరిముకుం
ద । చిత్స్వరూపుడనిన జెలగు నీనామమే । రమ్యసుగుణసాంద్ర॥ ౩౦

నీవులేని యెడల నేనెట్లు జన్మించి । తిని మహానుభావ దేవదేవ ।
యేనుగల్గుమూల మీవె కాధరలోన । రమ్యసుగుణసాంద్ర॥ ౩౧

కోటివిద్యలైన కూటికే గాని నీ । నిరుపమానమంత్ర నియతి లేక ।
యుండువారు మోక్ష మొందంగ శక్తులే । రమ్యసుగుణసాంద్ర॥ ౩౨

దృష్టిసిల్పునెడల హృదిదోచువింతలు । నిలుచుస్వాశనమట్లు నిలి
చెనేని । మారుతంబునిలుప మగశివయోగియౌ । రమ్యసుగుణ॥ ౩౩

తగదటంచుజెప్పి తగనికార్యంబులు । తానుజేయువారుధరణిలో
న । వంచకుండుగలడె వసుధనాతనికన్న । రమ్యసుగుణసాంద్ర॥ ౩౪

శబ్దమునను బుట్టె జగమెంతో చెలువుగా । దానివలనగల్గె తత్వ
ములిల । తత్వమెఱుగువాడు ధన్యుండుమాన్యుండు । రమ్యసుగుణ॥ ౩౫

వేఱుమాటలేల వేదాంతసురహస్య । రూపసిద్ధభక్తిరూఢిలేక ।
మర్త్యదేవ్విధంబు మహిలోనజరియించు । రమ్యసుగుణసాంద్ర॥ ౩౬

భావమందుమిమ్ము భక్తితో ధ్యానించు । వాడునిర్మలుండు వసుధ
లోన । ఇతరచింతగలుగ హేయుడౌనిభువి । రమ్యసుగుణసాంద్ర॥ ౩౭

పరులగుణములెల్ల బాటించునార్యుండు । దోషసంఘములను ద్రో
లగదోసి । నీరువదలిపాలు నెరిగ్రోలుహంసనా । రమ్యసుగుణ॥ ౩౮

పరులసిరులుజూచి ధరనోర్వజాలమి । చేతమెలగుజనులు చెనటు
లవక । సుజనులనుచుబలుక చోద్యంబుగాదటె । రమ్యసుగుణ॥ ౩౯
ఘనులకనులజూచి కడుగేలిసేయుదు । రెలమిమూర్ఖజనము లెపు
డుధాత్రి । సనకమెనసిగూయు చెనకు నేసింగంబు । రమ్యసుగుణ॥ ౪౦
తావకాంఘ్రియుగళ దాస్యంబులేకను । ఖలుడనైతిభువిని జలజ
నయన । కలతచేతనిట్టి కడగండ్లవాటిల్లె । రమ్యసుగుణసాంద్ర॥ ౪౧
చెలులరూపుజూచ చిత్రంబుగాదోచు । మనసునిలువ వేరుమందు
గలదె । గానదానినణచ ఘనుడవీవేసుమ్మి । రమ్యసుగుణసాంద్ర॥ ౪౨
నీవెనేనటంచు నిజముగానొనిమాండి । తివి యదార్థమెన్న దివ్య
రూప । నేనటన్ననీవు నీవన్న నేనెగా । రమ్యసుగుణసాంద్ర॥ ౪౩
తారకంబుచేత తానుషడ్వర్గంబు । నడచి నెత్త్రివాతనుడిచి నిం
డు । వేడ్కనుండుజ్ఞాని విమలుండుధరలోన । రమ్యసుగుణసాంద్ర॥ ౪౪

మర్మములను దెలియ మనసే కారణమయ్య । మనసునిల్పి జూడ
మాయబాయు । మనసు నిల్పువాడు మహిసిద్ధయోగి యహా । రమ్య॥ ౪౫
ఇలను నీదుభక్తి నెనసి విచారింప । కను యసాధ్యమంచు కడదొ
లంగు । వాని జూడ నొల్ల వాణీశ వందిత । రమ్యసుగుణసాంద్ర॥ ౪౬
నీదుభక్తులకును నియతతా కేల్లోక్కిచ్చి । వందనములొనర్చు వాని
కహహా । ముక్తివలువకొంగు మూటగారాటమదకె । రమ్యసుగుణ॥ ౪౭
ఆత్మలోనసనీవు యమరియుండగ వేరె । శిలలదెచ్చి పూజ సేతుర
హాహా । వెలయుమణులవిడచి వెతకినక్ల్రా రాళ్ల । రమ్యసుగుణ॥ ౪౮
మనసు బుద్ధి చిత్తమును సహాంకారంబు । లనెడు నాల్గుసుమము
లర్పణముగ । పూజసేయువాడు పూజ్యుండు వేద్యుండు॥ రమ్య॥ ౪౯
కూడు నెయ్యిగలిపి కుక్కకు బెట్టిన । నిముకకానపడక యేలనుం
డు । దొంగభక్తులట్లు దారకొనుచుందురు । రమ్యసుగుణసాంద్ర॥ ౫౦

ఉదరపోషణమున ముదమున శిష్యుల । బట్టిబాధపరుచు నట్టిగు
రువు । గురుడుగాడు భువిని గుడ్డికొంగననొప్పు । రమ్యసుగుణ॥ ౧౦
గురులనింద జేయు క్రూరుండు నరకంబు । నందుజేరి దుఃఖ మందు
చుండు । గురుమహారుడుగాడె కుంభినిలోపల । రమ్యసుగుణ॥ ౧౨
పొట్టకొరకు జనుల బొగడి వేసారితి । గాని యెన్నడైన ఘనము
గాను । నిన్ను దలచనైతి నీరజాయతనేత్ర । రమ్యసుగుణసాంద్ర॥ ౧౩
కర్మబంధములను కడద్రోచి బ్రోవుము । కరధృతాబ్జగేయ కాంచ
నాభ । వననమాలిసవన వరదదయాకర । రమ్యసుగుణసాంద్ర॥ ౧౪
ఆత్మలోన నిన్ను నతిభక్తితో నెంచ । నట్టివాడు భక్తుడౌ నెజూడ ।
వాడు మహిని దేని వలనకడతేరునో । రమ్యసుగుణసాంద్ర॥ ౧౫
భద్రుడాదిగల్గు భక్తుల నెల్లను । గాచినాడవనుచు కమలనాభ ।
నీదు చరణములకు నెమ్మినే మ్రొక్కితి । రమ్యసుగుణసాంద్ర॥ ౧౬

సజ్జనుండువినతి సమయోచితంబుగా । కాలమొక్కరీతి గడుపు
చుండు । చెలగికుమతియుతులు చెడజూతురిలలోన । రమ్య॥ ౧౬

భవ్యుడైనగురుని పలుకుచేమీచర । ణారవిందసేవ నందినాడ ।
గాననిన్నుగాంచ కరతలామలకంబు । రమ్యసుగుణసాంద్ర॥ ౧౭

అనృతమాడనోపనయ్య స్వప్నంబులో । నైనగాని ప్రేమ నరసి
ప్రోవ । నీవెకాని వేరు యెందుజూచిన లేరు । రమ్యసుగుణసాంద్ర॥ ౧౮

ఇదియుతుచ్ఛజన్మ మెట్లుగ లైనోకాని । నాకుదోచదాయె నలిన
నేత్ర । కర్మవలనజన్మగాంతురుజీవులు । రమ్యసుగుణసాంద్ర॥ ౧౯

భవభయాబ్ధితరుణ భక్తఘురక్షణ । గాసిజెందినీకు దోసిలొగ్గి ।
వేడినాడనన్ను వేగంబెరక్షించు । రమ్యసుగుణసాంద్ర॥ ౨౦

తల్లిదండ్రులనుచు దలచెదరవనిలో । సుతునికారణంబు జూడ
గాను । కారణంబునీవు గావెనన్నిటికిని । రమ్యసుగుణసాంద్ర॥ ౨౧

నీనుపాదములను నెరనమ్మితినినూర్య । వంశదీప భక్తవాంఛితా
ర్థ । దాయిపాపములను దహియింపజేయవె । రమ్యసుగుణ॥ ౬౩

లోకవాసనకును లోబడినేనిట్లు । యాసలందుజిక్కి తయ్యదేహ ।
వాసనయును శాస్త్రవాసనం బెట్లుగు । రమ్యసుగుణసాంద్ర॥ ౬౪

నీదుపదములాన సిల్కడగానాకు । దారవటంటివేగ దోసముల
ను । బారదోలిబ్రోవు పతితపావననామ । రమ్యసుగుణసాంద్ర॥ ౬౫

జ్ఞానులకునుచిత్త గతపరమాత్మనై - గానబడెడువస్తు గణములె
ల్ల - త్వన్మయంబుగాగ తలపింపజేసెదు - రమ్యసుగుణసాంద్ర॥ ౬౬

విశ్వమునకునీకు వేరులేదనిశ్రుతుల్ - చాటుచుండునిజము సకల
జగము - నందునీవులేని యణువైనగల్గునే - రమ్యసుగుణసాంద్ర॥ ౬౭

ఎండవానచలుల కిరులకునృక్కుచు - తపముసేయనేల తావకీ
న - భవ్యనామమధుర పానంబుజాలదే - రమ్యసుగుణసాంద్ర॥ ౬౮

ఖలులుబూటకములు ఘనముగాజనులకు- బోధజేసివారి బుద్ధిజె
రుప- తలతురయ్యానిన్ను దలుచరుబుదియేమొ- రమ్యసుగుణ॥ ౧౯
దుష్టజనులవిధము స్పష్టంబుగాదెల్ప- రాదువారిమనము రాళ్ళ
పగిది-పరులజూచిపరమ భక్తిచేనుందురు- రమ్యసుగుణసాంద్ర॥ ౨౦
కామిగాకమోహకామియెట్లగునయ్యా- మైథిలీశునాత్మ వెతలు
బాసె- ధరవసిష్టువలన తత్వసూచనబొంది- రమ్యసుగుణసాంద్ర॥ ౨౧
ఇంటినున్నపురుషు నింతితటస్థుల- నడుగుచందమున దృఢాత్మ
నుండు- నిన్నుగనకపరుల నియతిచేనర్చింత్రు- రమ్యసుగుణ॥ ౨౨
ఉదకనుందుకమల మొప్పి లేకంబైన- నీరునంటనట్లు నీదుపాద-
భక్తిరక్తులకును భవబంధమంటదు- రమ్యసుగుణసాంద్ర॥ ౨౩
భ్రమరకీటకముల భంగియీభువిలోన- అవగుణంబులన్ని యణ
గునట్లు- చేయుసద్గురుండు శిష్యులగాంచియు- రమ్యసుగుణ॥ ౨౪

ఆపదలను బాప ననువగుసదుపాయ- మరయ రామ రామ యనె
డుపల్కు- గాక యొండుగలదె లోకజాలములందు- రమ్యసుగుణ॥ ౪౫
తనువు వ్యాధియుతము ధనధాన్యములు యస్థి - రములు సుతులు
సతులు భ్రమయటంచు- నిరుపమానభక్తి నినుదలంచగవలె-రమ్య॥ ౪౬
పూర్వజన్మములను పుణ్యపుంజంబులు- జేయుకతనభక్తి సిద్ధమ
య్యె- గాన ముందు జన్మ లేనిమార్గముజూపు- రమ్యసుగుణ॥ ౪౭
ప్రకృతివలనగాన బడకనీవిలయుక్తి- గోచరమునవిషయ కోటి
నలరి- యుండునయ్యమానిబృందమానసవంద్య- రమ్య॥ ౪౮
అఖిలభూతములకు నన్నికాలములకు- ప్రాణవాయువులకు బ
హుళసృష్టి- కెల్లకర్తవీవె యీనేకజగముల- రమ్యసుగుణ॥ ౪౯
అమితమాయవలన నలరివిశ్వమునకు- సాక్షివగుచులోక సంఘ
ములను- భక్తజనులనెపుడు బాలింపుచుందువు- రమ్య॥ ౫౦

తెలియ లేకకొన్ని దినములుతమిచేత- నుందురధిక మోహమందు
కొన్ని- రోజులాసచేత రోజుచుమూఘులు- రమ్య॥ ౮౧

నిముష సౌఖ్యములను నిండారగోరుచు- నాత్మతత్వమింత నరయ
లేక- ప్రజలువృథగ జెడుట భావింపుమోదేవ- రమ్య॥ ౮.౨

లోనిశాత్రవులను పూనిగెల్వగలేక- వాటివశముజెంది వరలుచె
ల్లి- చిచ్చునోడినగట్టి చరియించినట్లుండు- రమ్య॥ ౮3

అవనిజలమువాయు వగ్నియంబరమద్రు- లర్క సోమతార కాది
గణము- నీదురూపమనుచు నిక్కంబుగానెంతు- రమ్య॥ ౮౪

అగ్నిమధ్యకాంతి యమృతాంశులోపలి- వెలుగుద్వాదశాత్మ వె
ల్తురఖిల- నురులయంశమిారె శుభకరచారిత్ర- రమ్య॥ ౮౫

అణువునైనగాని యదిగాకపరమాణు- వైనతారకాది గణమునై
న- నెంచవచ్చుగాని మెంచలేరురనిన్ను- రమ్య॥ ౮౬

అనయమిూవుచిత్ర మైనట్టిమణిహార- ములనుసూత్రమెట్టు లలరి
యుండు- నావిధంబుజూడ గాపి స్తరింతునా- రమ్య॥ ౮౭

అరుదునీదుమహిమ యుట్టిదిట్టిదియని- పలుకరాదుదృక్కు నిలిపి
జూడ- వశముగాదుప్రకృతి వశులకెట్లగునయ్య- రమ్య॥ ౮౮

నీదుచరణభక్తి నిరతంబునిల్చును. క్షేత్రసాధగేహ చిత్రభూ
ష- ణములుదేహమింద్రి యములునిలువవుధాత్రి- రమ్య॥ ౮౯

తనుపులగ్నిపాలు ధనధాన్యములుతస్క- రాళిపాలు యొక్కటైన
నిల్వ- దయ్యనీదుపదము లాసక్తి సేవింతు- రమ్య॥ ౯౦

భక్ష్యభోజ్యచోష్య పానీయములుసుపా- సనసుమంబులోక వం
పదలును- కాసుజేయలేవు గానసీస్తుతిజాలు- రమ్య॥ ౯౧

మతములనుచుపెక్కు మానవాధములెల్ల- వాగుచుందురయ్య
వసుధదుష్ట- మతినడంచిమిమ్ము మదినెన్నవలెగాని- రమ్య॥ ౯౨

పరులనాశ్రయించి బహుకాలములువారి- పనులుజేయనేమి ఫల
ము బ్రతుకు- నన్నినాళ్లునిన్ను యర్చింపమోక్షంబు- రమ్యా॥ చ-౩
శాంతమవ్యయంబు సత్యమనామయం- బైననీదురూప మఖిల
భువన- మంతరంబుబాహ్య మందునిండినదయా- రమ్యా॥ చ-౪
జపముజేసినిమ్ము నిపుణతగాజూచు- వరములిచ్చిబ్రోవ వలెను
గాని- భక్తజనులభంగ పరచన్యాయంబె కా- రమ్యా॥ చ-౫
నీదుముద్దుమోము నిల్కడగాజూపు- మంటిగానిధనము హయ
గజాది- వాహనములుయివ్వ వలెనంటినాదేవ- రమ్యా॥ చ-౬
బంధుజనులమీది భ్రాంతినాకదిలేదు- గానియిప్పుడెట్లో కలిగె
నీదు భక్తియమృతంబు భావించిచూడగా- రమ్యా॥ చ-౭
జగతికుంభకములు చక్రనిదర్శన- ములును యోగమార్గ ము
లునువాటి- కన్ననీదుభక్తి యమరియుండుటలెస్స- రమ్యా॥ చ-౮

యెన్నడోగిసుభక్తి నెనయునోతత్వసం- పన్నునిన్నుగాంచు భ
క్తవరుడు- అన్యులెల్లజూతు రయ్యనీఘనరూపు- రమ్య॥ ౯౯

దట్టమైనయాంధ తమసంబుగోబడి- వెతలజెందినాడు బ్రతుకుతీర
ము- యనుచుమోసపోదురయ్య నిన్నెంచగ- రమ్య॥ ౧౦౦

జ్ఞానవహ్ని చేతె మానుగా వేగ్రత్రి- యమునుగాల్చువాడు యఘవి
దూరు- డగుచునిన్ను జేరి యానందముననుండు- రమ్య॥ ౧౦౧

కణ్వాకస్యపాత్రి గార్గ్యయమానుల- బ్రహ్మశంకరాది పరమసుజను
ల- చిత్తమునందునీవు హత్తుదువసియించు- రమ్య॥ ౧౦౨

వెరచునమయమునవో వేసారుతరిపడి- హాసమునవో నిన్నునాత్మ
లోన- దలచువాడుయముని దండకుజేరడు- రమ్య॥ ౧౦౩

వసుధస్వర్ణ మొకటి వస్తువుల్ శతకోటు- లక్లైనీదురూప మన్ని
విధము- లందు సందులేక యమరియుండునుధాత్రి- రమ్య॥ ౧౦౪

చదువులేల మంచిసౌందర్యమును కులీ- నత్వమేల విభవమది ని
రర్థ- కంబునీదుభక్తి యమరినవదివాలు- రమ్య॥ ౧౦౫

భువినిజనులునష్ట బుద్ధినంతశ్శత్రు- లనుజయింపలేక యవిరత
మును- బ్రహ్మవేత్తననుచు పల్కుచుందురు ధాత్రి- రమ్య॥ ౧౦౬

పద్మములువికాస భావమొందునుకవా- కరుని జూడగానె ఘనత
రముగ- నట్లునిన్ను గాంచి యానందమందెద- రమ్య॥ ౧౦౭

నిన్నెరుంగుటకును నీరజోద్భవకుమా- రుండగాను నే నరుండగా
ని- భయముబాపినన్ను పాలింపుమో దేవ- రమ్య॥ ౧౦౮

మహినినీవులబ్ధ మాత్మండవై కళే- బరములణపబెంప బహువిధ
ముల- సృష్టిజేయుటకును స్రష్టవు ద్రష్టవు- రమ్య॥ ౧౦౯

మంగళంబుసర్వ మంగళాధిపగేయ- మంగళంబునీకు మదనజనక-
మంగళంబు లెప్పుడు మాకిచ్చిరక్షించు- రమ్య- ౧౧౦

ధరనుకల్వకొలను వర వేంకటాఖ్యుడ- భద్రనగనివాస భవ్యరూ
ప- శతకమేనుజెప్పి సామికిచ్చితి- రమ్యసుగుణసాంద్ర రామచంద్ర॥

గద్య.

ఇది శ్రీమన్మేధాదక్షిణామూర్తి కరుణాకటాక్ష వీక్షాసమాసాదిత
సరసకవితాకళాధురంధర కలవకొలనువంశ పయఃపారావార
రాకాసుధాకర ఆపస్తంబసూత్ర కాశ్యపసగోత్రపవిత్ర
గుణకదంబ చంచమాంబికా గురవయశాస్త్రి
కుమార విబుధజనవిధేయ వేంకటప్పయ్య
నామధేయ ప్రణీతంబైన రామచంద్ర
శతకము సమాప్తము.

8 అపవర్గ ప్రదాయిని — వేదాంత విషయకోపన్యాసము.

* ప్రబంధముల వివరము *

9 వీరసేనమహారాజుచరిత్ర — 5 ఆశ్వాసములు.

10 మహారాజుచరిత్ర — 4 ఆశ్వాసములు

11 సరసజనాహ్లాదిని — 5 ఆశ్వాసములు కేవలకల్పితము.

12 శ్రీకృష్ణోద్వాహము.

13 చంద్రశేఖర మహాత్మ్యము — 3 ఆశ్వాసములు.

చ॥ అనఘమనీషు బూర పరమార్థముగా రచియించినట్టి గ్రం । ధనిచయమెల్లముద్రణము తామరతంపరగాగమీాకురి । కృనియెడ వద్దయాను హిమ దోరముగా బ్రకటించి సేదున । చ్చానరగ జేయుడీ ఖిలము నొందక ధాత్రి నెసంగునట్లుగన్ ॥

ఇట్లు విన్నవించు విబుధజన విధేయుడు,
కలవకొలను వెంకటప్పయ్య, ధూళిపాళ్ల.

ఆంధ్ర దేవీ భాగవతము.

౧ పండిత దాసు శ్రీరామామాత్య విరచితము.

౨ మృదుమధుర శైలిలో వ్రాయబడి ౧౨౦౦ ల పుటలును, ౧౧,౦౦౦ పద్యములును గలిగి గిల్టు అక్షరములతో నిండు కాలికో బైండు చేసినది.

ఇది మిక్కిలి గొప్పపుస్తకమైనను దీనివెల మిక్కిలి సులభముగా నున్నదని గ్రంథముచూచినవారు తెలుసుకొనవచ్చును.

వెల ప్రతి ౧కి రు 4-0-0. పోస్టుఖర్చులు కొనువారే భరించవలెను.

☞ ఈ గ్రంథము బెజవాడ వాణీ ముద్రాక్షరశాలలో దొరుకును

13401